# మొంథా తుఫాన్ ప్రభావంతో నేలకూలిన వృక్షాలు





- విద్యుత్ కి అంతరాయం
- అధికారుల అప్రమత్తతతో చెట్ల తొలగింపు, విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం

**కొత్తపేట, అక్టోబర్ 28 (పెన్ పవర్):** మొంథా తుఫాన్ ప్రభావం మంగళవారం మధ్యాహ్నం నుంచి తీవ్రంగా కనిపిస్తోంది. సుడిగాలులతో కూడిన ఈదురుగాలుల కారణంగా కొత్తపేట మండలం వ్యాప్తంగా పలు గ్రామాల్లో భారీ వృక్షాలు నేలకొరిగి రహదారులు, విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి.తుఫాన్ బీభత్సానికి మోడేకుర్ర , బిళ్లకుర్రు ,పలివెల,కొత్తపేట గ్రామాల వద్ద చెట్లు రోడ్లపై కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి చెట్ల తొలగింపు పనులు చేపట్టారు. రహదారులపై బ్లాకేజీలు తొలగించేందుకు రెవెన్యూ, పంచాయతీ, ఆర్అండ్బీ సిబ్బంది సంయుక్తంగా పనిచేశారు.ఇదే సమయంలో విద్యుత్ సరఫరా అంతరాయం తలెత్తిన ప్రాంతాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. విద్యుత్ తీగలు తెగిన చోట తక్షణ మరమ్మత్తులు ప్రారంభించి, ముఖ్య కేంద్రాలకు సరఫరా పునరుద్ధరించే ప్రయత్నం జరుగుతోంది. కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు సహాయం అందిస్తున్నారు.అవసరం లేని సమయంలో ప్రజలు బయటకు రాకుండా, విద్యుత్ లైన్లు కూలిన ప్రాంతాల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసర సేవలను సిద్ధంగా ఉంచినట్లు కొత్తపేట తహసీల్దార్ తెలిపారు.



## ఏలూరులో పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు అక్టోబర్ 29 పెన్ పవర్ :** ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య నగరంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించేందుకు మంగళవారం తెల్లవారుజామునుండి నగరమంతా సుడిగాలి పర్యటన చేశారు. శనివారపేట జడ్పీ హైస్కూల్, ఒన్ టౌన్ కస్తూరిబాయ్ స్కూల్, టు టౌన్ ప్రాంతంలో తంగెళ్ళమూడి వంతెన సమీపంలో మెహర్ మసీదు పునరావాస కేంద్రాలను పరిశీలించారు.పునరావస కేంద్రాల్లో ఉన్న అందరూ పిల్లలకు ఉదయం 7 గంటలకు పాలు,పెద్దలకు టీ అనంతరం ఇడ్లీ,ఉప్మా చట్నీ,సాంబారుతో ఏర్పాటు చేసిన టిఫిన్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి ఏ విధమైన అసౌకర్యం కలగకూడదన్నారు. పునరావాస కేంద్రాలు ఉన్న అన్ని రోజులు మెడికల్ క్యాంపులు 24 గంటలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు వాకీటాకీలో అన్ని పునరావస కేంద్రాల్లో బాధ్యతలు తీసుకుంటున్న అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఎం.ఈ,డీ.ఈ లు సానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడి మధ్యాహ్నానికి భోజనాలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.రోడ్లమీద ఎక్కడ నీళ్లు నిలవకూడదని.చెట్లు ఎక్కడైనా పడిన వాటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు.అన్ని డివిజన్లో డివిజన్ ఇన్చార్జిలు కూటమి నాయకులు ప్రజలకు రెండు రోజుల నుండి అండగా ఉంటున్నారని తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేంతవరకు ఇదేవిధంగా సేవలు కొనసాగించాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య కో-ఆప్షన్ సభ్యులు శ్రే ఎస్ ఎం ఆర్ పెదబాబు కూటమి నాయకులు,కార్యకర్తలకు సూచించారు.ఎమ్మెల్యే వెంట టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, సెక్రటరీ రెడ్డి నాగరాజు, అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ అమరావతి అశోక్, డివిజన్ ఇంచార్జులు చోడే బాలు, చేకూరి గణేష్, సోమిశెట్టి రాము, టిడిపి నాయకులు లంకపల్లి మాణిక్యాలరావు, కొట్టు శ్రీను, పేరక రామారావు, తదితరులు ఉన్నారు.

## నేలకొరిగిన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే, రైతులకు భరోసా



**కరప, అక్టోబర్ 29 :**మండలంలోని ఆరట్లకట్ట, జడ్.బావరం గ్రామాల్లో 'మొంథా' తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నేలకొరిగి తడిచిన వరి పంట పొలాలను బుధవారం ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. తుఫాను ధాటికి పూర్తిగా నష్టపోయిన వరి పంటలను చూసి ఆయన చలించిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ రైతులకు భరోసా ఇస్తూ, పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. భారీ గాలి వానను సైతం లెక్కచేయకుండా, ప్రజాప్రతినిధులతో కలిసి పంట నష్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, విస్తృతమైన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఆయన వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు న్యాయం జరిగేలా యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేయాలని అధికారులకు సూచించారు. అనంతరం, మండలంలోని పెనుగుదురు, నడకుదురు గ్రామాల్లోని పంట కాలువలలో జరుగుతున్న పూడికతీత పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కాలువల్లో పూడిక తీత వల్ల నీరు సాఫీగా పారుతుందని, భవిష్యత్తులో పంట ముంపును నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ్డ రమేష్, కూటమి నాయకులు బండారు మురళి, తుమ్మలపల్లి గోవిందరాజు, గంటా వీరన్న చౌదరి, బెంజిమెన్ రాజు, బత్తుల సతీష్, ఉదయ్ శంకర్, ముత్యాలరావు, బండారు మణికంఠ, గోన అంజి, మండల వ్యవసాయ అధికారిని సత్య, రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలెంలో మొంథా తుపాన్ బాధిత కుటుంబాలకు జ్యోతుల నవీన్ చేయూత.



**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 29:**పాలెం గ్రామంలో మొంథా తుపాను బాధిత కుటుంబాలను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు. తుఫాన్ ప్రభావంతో వీచిన గాలులకు, కురిసిన వర్షాలకు పాలెం గ్రామంలో చిక్కిరెడ్డి సోమరాజు పెంకుటిల్లు పూర్తిగా కూలిపోయింది . అలాగే అదే గ్రామంలో సమ్మిటి అనంతలక్ష్మి పెంకుటిల్లు దెబ్బతిన్నది ఈ విషయాన్ని తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు . వారి కుటుంబాలను పరామర్శించారు . వారికి బియ్యం బస్తాలు నిత్యవసర సరుకులు,ఆర్థిక సాయం అందించారు. పాలెం గ్రామ టిడిపి నాయకులు పాఠంశెట్టి మురళీకృష్ణ, ఆళ్ల రవి కిషోర్ ఆధ్వర్యంలో చేపట్టారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఆయన వెంట ఎంపీపీ తోట రవి, వీరవరం సొసైటీ అధ్యక్షులు తోట గాంధీ,ఏలేరు డిసి వైస్ చైర్మన్ నీలం శ్రీను భూపాలపట్నం గ్రామ సర్పంచ్, మండల టిడిపి అధ్యక్షులు వీరంరెడ్డి కాశీ బాబు, అడబాల కొండబాబు దాడి సుబ్బారావు, పోతుల సత్యనారాయణ తహసిల్దార్ చిరంజీవి,ఎంపీడీఓ భావిశెట్టి హరికృష్ణ,వీఆర్వోలు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత పునరావాస కేంద్రాల్లో చిన్నారులకు పాలు, గుడ్లు పంపిణీ

అంగన్వాడి కేంద్రాలకు అక్టోబర్ 30 వరకు సెలవులు - పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి




**భీమడోలు, పెన్ పవర్ అక్టోబర్ 29:**తుఫాను ప్రభావంతో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు ఐసీడీఎస్ శాఖ చర్యలు చేపట్టింది. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శారద, భీమడోలు సిడిపిఓ సునీల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో కైకరంలో ప్రీ-స్కూల్ పిల్లలకు, తల్లులకు పాలు, గుడ్లు పంపిణీ చేశారు.

తుఫాన్ కారణంగా అంగన్వాడి కేంద్రాలకు ఈ నెల 30 వరకు సెలవులు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని తల్లులకు అవగాహన కల్పించారు. తొమ్మిది నెలలు నిండిన గర్భవతులు సమీప ఆసుపత్రుల్లో చేర్చుకోవాలని పిడి శారద సూచించారు. కార్యక్రమంలో కైకరం సర్పంచ్ సలగల గోపి, సెక్టార్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నష్టం





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 29:**డా. బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం వద్ద తుఫాన్ ప్రభావం కారణంగా మోస్తరు నష్టం సంభవించింది. బలమైన ఈదురుగాలులు, వర్షం కారణంగా ఆలయ పరిసరాల్లోని తాత్కాలిక ఏర్పాట్లు దెబ్బతిన్నాయి.శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం మాడ వీధుల్లో ఏర్పాటు చేసిన టెంట్‌లు, లైటింగ్ పరికరాలు, శబ్దవ్యవస్థలు తుఫాన్ ఈదురుగాలులకు తాళలేక నాశనమయ్యాయి. కొంతమంది సిబ్బంది సమయానికి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల పెద్ద నష్టం తప్పిందని ఆలయ అధికారులు తెలిపారు.తుఫాన్ తీవ్రత పెరగడంతో ఆలయ ప్రాంగణంలో కొన్ని చోట్ల చెట్లు విరిగిపడటంతో రహదారి అడ్డంకులు ఏర్పడ్డాయి. దేవస్థానం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి చెట్లు తొలగించి మార్గాన్ని సుగమం చేశారు. భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిచిపోయినట్లు సమాచారం. విద్యుత్ శాఖ అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ మరమ్మతు పనులు వేగవంతం చేశారు.

తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గిన తర్వాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించి దేవాదాయ శాఖకు సమర్పించనున్నట్లు ఆలయ ఉపకమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు తెలిపారు

## తుఫాన్ బాధితులకు అండగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం

- పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఉచిత భోజన సదుపాయం





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 29:**తుఫాన్ ప్రభావంతో ఇళ్లను విడిచి పునరావాస కేంద్రాలకు చేరిన ప్రజలకు అండగా నిలుస్తూ వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది. డా. బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆలయ అధికారులు తమ అన్నదాన కేంద్రం ద్వారా బాధితులకు భోజనాలను ఉచితంగా అందజేస్తున్నారు.

ఈ నెల 27వ తేదీ నుంచి ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమంలో ప్రతి రోజు మధ్యాహ్నం, రాత్రి భోజనాలను సమయానికి సరఫరా చేస్తున్నారు. ఆత్రేయపురం మండలంలోని రావులపాడు, వానపల్లి, సంఘంపాలెం, ర్యాలి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు స్వామివారి ఆలయ అన్నదాన భవనం నుంచి భోజనం అందజేయడం జరుగుతోంది.పునరావాస కేంద్రాల్లో వందలాది మంది తుఫాన్ ప్రభావితులు నివసిస్తుండగా, ఎవరూ ఆహార సమస్యతో ఇబ్బంది పడకుండా ప్రత్యేక బృందం ఏర్పాటుచేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తెలిపారు. ఆలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారంతో అన్నదానం కార్యక్రమం సాఫీగా కొనసాగుతోందని చెప్పారు.ఆలయ అధికారులు, సిబ్బంది ఈ కష్టకాలంలో మానవతా దృక్పథంతో ముందుకు రావడం ప్రజల్లో ప్రశంసనీయంగా మారింది. వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపతో త్వరలోనే తుఫాన్ ప్రభావం తగ్గి అందరికీ సాధారణ జీవనం పునరుద్ధరించాలని భక్తులు ఆకాంక్షించారు.

## ఐదో డివిజన్ లో డ్రైనేజీ ల క్లీనింగ్ పనులు



**ఏలూరు అక్టోబర్ 29పెన్ పవర్ :** మొంథా తుఫాన్ వర్షాల కారణంగా నగర పాలక సంస్థ ఐదో డివిజన్ చెంచు కాలనీ, టీచర్ కాలినిలలో గత మూడు రోజులుగా కురిసిన వర్షపు నీటినిఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులతో డ్రైనేజీ లను క్లీన్ చేయించి నీటిని మురుగు కాలవల లోనికి మళ్ళింప జేసిన 5వ డివిజన్ ఇంచార్జి దాసరి కామేశ్వరి ఆంజనేయులు

